# నగరంలో కనెక్ట్ ఏపీ-ఎక్స్‌పో ప్రారంభం

**లబ్బీపేట(విజయవాడ సిటీ), న్యూస్‌టుడే :** స్టాలిక లబ్బీపేట వైఎస్‌ఆర్ హెల్త్‌టౌన్ రోడ్డులోని ఎస్.ఎన్. కన్వెన్షన్‌లో బందారు కృష్ణ ఆధ్వర్యంలో మూడ్రోజుల పాటు నిర్వహించే కనెక్ట్ ఏపీ ఎక్స్‌పో-2026ని ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ... నూతన సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందిన ఆవిష్కరణలను విజయవాడ వేదికగా ప్రదర్శించిన నిర్వాహకులను అభినందించారు. టెలికాం, ఇంటర్నెట్, డిజిటల్ కేబుల్ టీవీ, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్, సౌర విద్యుత్తు, డ్రోన్, సీసీ టీవీ, సర్వేలెన్స్ సిస్టమ్స్, కమ్యూనికేషన్స్ తదితర రంగాల సాంకేతిక పరికరాలను ఒకే వేదికపైకి తీసుకురావడం వల్ల, వాటిపై వినియోగించాల్సిన ఆధునిక పరిజ్ఞానం గురించి తెలిపారు. ప్రస్తుత స్పీడ్ యుగంలో నూతన సాంకేతికతను కేబుల్ ఆపరేటర్లు అందిపుచ్చుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. కార్యక్రమంలో సిటీ సీసి డిజిటల్ నెట్‌వర్క్, ఎండీ డి.కృష్ణమోహన్, వి డిజిటల్ నెట్‌వర్క్ ఎండీ కె. గౌరీశంకర్, ఫైనర్ డిజిటల్ టీవీ ప్రతినిధులు పాల్గొన్నారు. వివిధ సంస్థల ప్రతినిధులు స్టాల్స్ ఏర్పాటు చేశారు. వివిధ సాంకేతిక అంశాలపై నిర్వహించిన సదస్సులో నిపుణులు పాల్గొన్నారు.

ప్రదర్శనను సందర్శిస్తున్న ఎంపీ శివనాథ్, ఎమ్మెల్యే రామ్మోహన్ తదితరులు

# అగ్ని ప్రమాదాలపై అప్రమత్తత అవసరం

**గవర్నర్‌పేట, న్యూస్‌టుడే :** వేసవి దృష్ట్యా జిల్లాలో అగ్నిప్రమాదాలు, ఇతర విపత్తులపై అధికారులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ జి.లక్ష్మీశ పేర్కొన్నారు. మంగళవారం గవర్నర్‌పేటలోని అగ్నిమాపక కేంద్రాన్ని ఆయన తనిఖీ చేశారు. వాహనాలు, అత్యవసర సేవకు ఉపయోగించే పరికరాలను పరిశీలించారు. ఎత్తయినా భవనాల్లో ప్రమాదాలు జరిగినప్పుడు ఉపయోగించే ప్రత్యేక వాహనం పని తీరును అడిగి తెలుసుకున్నారు. కమ్యూనికేషన్ వ్యవస్థ ఏ విధంగా పని చేస్తుందో పోస్టు ఏ విధంగా స్వీకరిస్తారు? తదితర విషయాలను సమీక్షించారు. అత్యవసర సమాచారాన్ని అందుకోవడంతో పాటు దాన్ని తక్షణం చేరవేసేలా కమ్యూనికేషన్ వ్యవస్థ క్రియాశీలంగా ఉండాలని సూచించారు. ప్రజల ప్రాణాలు, ఆస్తుల రక్షణలో అగ్నిమాపక శాఖ కీలకమనేది పోస్టిస్తోందని పేర్కొన్నారు. షార్ట్ సర్క్యూట్‌లతో పాటు వివిధ కారణాలతో అగ్ని ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉంటాయని.. వీటిపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. 100, 101, పోలీస్ కంట్రోల్‌రూం తదితర మార్గాల ద్వారా వచ్చే పోస్టుపై అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అగ్నిమాపక అధికారి ఎ.వి.శంకరరావు, సహాయ అగ్నిమాపక అధికారి సూర్యప్రకాశ్‌రావు తదితరులు పాల్గొన్నారు.


బ్రాయిల్ ధరలు
(లైవ్ బర్డ్ బాయిలర్)

ఏపీఎస్: బ్రాయిల్ పౌల్ట్రీ ధర 123 (జిల్లా ధర 150 రిజర్వ్ ఏరియా స్టేట్ - 233 రిజర్వ్ స్టేట్‌వైడ్ - 263.
ఆంధ్రాకోస్ట్ పౌల్ట్రీ రైతుల్ & డీలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ పౌల్ట్రీ ధర - 130, 139, 150 రిజర్వ్ ఏరియా స్టేట్ - 250 రిజర్వ్ స్టేట్‌వైడ్ - 260.



శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానము, ఇంద్రకీలాద్రి, విజయవాడ-1.
"ఇ" టెండర్ నోటీసు
NIT NO.07/EE-1/2026-27, Dt:24-05-2026.
శ్రీ అమ్మవారి దేవస్థానమునకు సంబంధించి ఖర్చులనుమతి సంబంధించి 1.) Improvements to Chairman Chamber at 7th Floor Mahamandapam in SDMSD. 2.) Improvements to Retaining wall from Old Yaga Sala to Free Prasadam distribution of Q-line Mandapam at Uphill. 3.) Providing Civil maintenance works at Uphill during financial year-2026-27 తారుమారు కొరకుమరుమట్లు అర్హతికలవారు https://tender.apeprocurement.gov.in లో endowments department వెబ్‌సైట్ నందు దరఖాస్తులకు. టెండరు దాఖలు లేదు ది:28-05-2026 మరి 12.00 గంటల నుండి ది:04-06-2026 న 11.00 గంటల వరకు. టెండరు దాఖలు చేయు చివర తేది:04-06-2026 మరి 12.00 గంటలు. పూర్తి వివరములకు కార్యాలయము పనివేళల వేళలో లేదా పాలను సం.0866-2423800 ద్వారా సంప్రదించగలరు.
అర్హత సేవ, పరికర్తల సేవ మరియు వివరాలుకు కొరకు https://kanakadurgamma.org నందు చూడగలరు.
శ్రీ భోర్రా రాధాకృష్ణన్ సం॰ ఈ.ఓ., శ్రీనా నాయక్, ఎం.ఎం.
తెలుగు మరియు ఉర్దూపత్రం మందిర పత్రికలు సిబ్బంది గోడ పత్రికలు & ఆలయపత్రికలు



SBI
# స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, 3వ అంతస్తు, కెఫెసి మేడమీద, సూర్యప్రకాష్ స్క్వేర్, గురునానక్ నగర్ రోడ్డు, ఎన్.టి.ఆర్.జిల్లా, విజయవాడ - 520008. ఆంధ్రప్రదేశ్. ఫోన్ :0866-2546922
అధీకృత అధికారి వివరములు : పేరు : శ్రీ కె.సుధీర్.హెచ్.ఆర్ (బిఫ్ మేనేజర్), మొబైల్ నెం.+91 89784 80704
ఆస్తి తనిఖీ కొరకు : 90040 84875

Appendix – IV –A
[See Proviso to Rule 8(6) R/w Rule 9(1)]
## స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన
(సెక్యూరిటీ ఇంటరస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6)కు మరియు రూల్ 9(1) లోని నిబంధనలతో చదువుకోవలసిన సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరస్ట్ చట్టం, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన)

సెక్యూర్డ్ క్రెడిటర్ స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా (సెక్యూర్డ్ క్రెడిటర్) వారికి ఋణగ్రహీతలు: శ్రీమతి ఇంజమూరి వెంకట సునీత, భర్త : వెంకటేశ్వరరావు మరియు శ్రీ ఇంజమూరి వెంకటేశ్వరరావు, తండ్రి : భాగ్యరావుడు, ఫ్లాట్ నెం.501, 5వ అంతస్తు, లక్ష్మీప్రియా నిలయం ఆపార్ట్‌మెంట్, న్యూ వెంకటేశ్వర సాయిపి గడి పిఓ, భాస్కరా స్కూల్ ఎదురుగా, సీతారామపురం, జగ్గయ్యపేట - 521175, కృష్ణాజిల్లా, ఆంధ్రప్రదేశ్. వారు డిమాండ్ నోటీసు తేదీ.05-10-2024 ప్రకారం తేది.05-10-2024 నాటికి చెల్లించవలసిన రూ.55,19,539/- (అక్షరాల యాభై ఐదు లక్షల పంతొమ్మిది వేల ఐదు వందల ముప్పై తొమ్మిది రూపాయల మాత్రమే) + తేది.06.10.2024 నుండి తదుపరి పెట్టే, క్రెడిట్ మరియు ఇతర ఖర్చులు, ఛార్జీల మొదలగునవి (తదుపరి జమలు ఉన్నచో తీసివేయబడును) వసూలు కొరకు సెక్యూర్డ్ క్రెడిటర్ అయిన స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క అధీకృత అధికారి వారిచే భౌతిక స్వాధీనత పరుచుకోబడిన బ్యాంక్ తనఖాలో నున్న దిగువ వివరించిన స్థిరాస్తి "ఎక్కడ ఎలా ఉన్నది అలానే" ఏది ఎలా వుంటే అలానే" "అక్కడ ఏది ఉన్నదో అది" మరియు "రికోర్స్ లేకుండా" పద్ధతిలో తేది.09-07-2026న విక్రయించబడునని యావన్మంది ప్రజలకిమరియు మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీతకు ఇందుమూలముగా నుదించబడినది.

స్థిరాస్తి ఆస్తి వివరములు

ఎ-స్థిరాస్తులు : కృష్ణాజిల్లాలో, విజయవాడ సబ్ రిజిస్ట్రార్, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో, విజయవాడ గ్రామం, అర్.ఎస్.నెం.13/2A లోని 1605 చదరపు విస్తీర్ణం గల ఇళ్ళు. హద్దులు: తూర్పు : ఇతరుల ఆస్తి - 134.0 అడుగు, దక్షిణం : శ్రీ దత్త బిన కోటల రాజు గారి ఆస్తి - 107.9 అడుగు, పడమర : ఇతరుల ఆస్తి - 131.4 అడుగు, ఉత్తరం : మునిసిపల్ రోస్తు - 110.0 అడుగు.,
ఈ నాలుగు హద్దుల మధ్య విస్తీర్ణం 1605 చదరపు లేదా 1341.94 చదరపు గజాలు, దీనిలో 59 చదరపు లేదా 49.33 చదరపు అడుగుల అవిభాజ్యపు మరియు అనిర్భేద్యపు నాలా స్థల విస్తీర్ణం.
స్థిరాస్తులు- బి : పైన తెలిపిన స్థిరాస్తులు నందు నిర్మించిన 2వ స్థాయి మ్యాడ్లతు ఫ్లాట్ నెం. 501, ఇందులో ఫ్లాట్ నెం.501 యొక్క అవిభాజ్యపు వాటా ఇ-వేలం రిజర్వు ధర : రూ.3,94,500/- బిడ్ పెంపుదల : రూ.10,000/-

ఇ-వేలం తేదీ : 09-07-2026, సమయం : ఉ॥ 11.00 గంటల నుండి సా॥ 04.00 గంటల వరకు
వేలం పూర్తయ్యే వరకు ప్రతి నిమిషం 5 నిమిషాల అనంతరమే పొడిగింపు కలదు
పై ఆస్తి తనిఖీ తేది మరియు సమయం : తేది:01-06-2026 నుండి 08-07-2026 వరకు ఉ॥10.00 గంటల నుండి సా॥ 04.00 గంటల వరకు

ఇ-వేలం యొక్క నియమ నిబంధనలు
1) అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు, సెక్యూర్డ్ క్రెడిటర్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క వెబ్ సైట్ : www.sbi.co.in/web/sbi-in-the-news/auction-notices లో ఏర్పాటుచేసిన లింకును రిఫర్ చేయండి. రిజిస్ట్రేషన్, ఇయిడి, వేలం యొక్క వివరములు మెరుగుగా చాలే గురించి సర్వీస్ ప్రొవైడర్ M/s. PSB Alliance & M/s. Baanknet యొక్క ఇ-వేలం పోర్టల్ : https://baanknet.com/eauction-psb/x-login & https://baanknet.com & లేదా స్థిరాస్తి నెం.: 91 - 8291220220, Mail ID : support.baanknet@psballiance.com సంప్రదించండి.
2) ఆస్తిని రిజిస్టర్ చేసుకొనుటకు వర్తించే స్టాంపు డ్యూటీలు బదిలీ ఛార్జీలు, ఫీజు వగైరా మరియు చట్టపరమైన/నాన్ స్టేటుటరీ బకాయిలు, పన్నులు, రేట్లు, ఎస్సెస్‌మెంట్ ఛార్జీలు, ఫీజులు వగైరా కొనుగోలు దారే భరించవలెను.
గమనిక : ఆసక్తి గల బిడ్డర్లు ఇ-వేలం మునుపేలోపే PSB Alliance నందు ప్రి-బిడ్ ఇ.ఎమ్.డి (Pre-Bid EMD) జమ చేయవలెను. ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి మొత్తం PSB Alliance బ్యాంక్ అకౌంట్‌లో జమ అయిన సమాచారం మెయిల్‌లో పొందుపరిరిన తరువాత మాత్రమే బిడ్డరు యొక్క "వాలెట్"లో చూపించబడుతుంది. బ్యాంకింగ్ ప్రక్రియలో ఇది జరుగుటకు సమయం పట్టవచ్చు, కావున బిడ్డరు దిగిన నిమిషంలో ఇబ్బందులు ఎదుర్కొనకుండా తమ ప్రి-బిడ్ ఇ.ఎమ్.డిను సాధ్యమైనంత త్వరగా జమ చేసుకోవాలని సూచించబడ్డమైనది.
తేది: 26-05-2026, ప్రదేశం: విజయవాడ సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా



SBI
# స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, 3వ అంతస్తు, కెఫెసి మేడమీద, సూర్యప్రకాష్ స్క్వేర్, గురునానక్ నగర్ రోడ్డు, ఎన్.టి.ఆర్.జిల్లా, విజయవాడ - 520008. ఆంధ్రప్రదేశ్. ఫోన్ :0866-2546922
అధీకృత అధికారి వివరములు : పేరు : శ్రీ కె.సుధీర్.హెచ్.ఆర్ (బిఫ్ మేనేజర్), మొబైల్ నెం.+91 89784 80704
ఆస్తి తనిఖీ కొరకు : 99204 59242

Appendix – IV –A
[See Proviso to Rule 8(6) R/w Rule 9(1)]
## స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన
(సెక్యూరిటీ ఇంటరస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6)కు మరియు రూల్ 9(1) లోని నిబంధనలతో చదువుకోవలసిన సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరస్ట్ చట్టం, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన)

సెక్యూర్డ్ క్రెడిటర్ స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా (సెక్యూర్డ్ క్రెడిటర్) వారికి ఋణగ్రహీతలు: శ్రీమతి పట్లూరి రిజ్వానా ఫాతిమా భానో, భర్త : పి. హబీబుల్లా భాష్, దోర్ నెం.2-3-11/ఎ, పాత టౌన్ ఆఫీస్ లేన్, నర్సంపాల గరువు, గుంటూరు - 522004. వారు డిమాండ్ నోటీసు తేది.11-07-2023 ప్రకారం తేది.11-07-2023 నాటికి చెల్లించవలసిన రూ.33,18,208/- (అక్షరాల ముప్పై మూడు లక్షల పద్దెనిమిది వేల రెండు వందల ఎనిమిది రూపాయల మాత్రమే) + తేది.12.07.2023 నుండి తదుపరి వడ్డీ, కాస్ట్స్ మరియు ఇతర ఖర్చులు, ఛార్జీల మొదలగునవి (తదుపరి జమలు ఉన్నచో తీసివేయబడును) వసూలు కొరకు సెక్యూర్డ్ క్రెడిటర్ అయిన స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క అధీకృత అధికారి వారిచే భౌతిక స్వాధీనత పరుచుకోబడిన బ్యాంక్ తనఖాలో నున్న దిగువ వివరించిన స్థిరాస్తి "ఎక్కడ ఎలా ఉన్నది అలానే" ఏది ఎలా వుంటే అలానే" "అక్కడ ఏది ఉన్నదో అది" మరియు "రికోర్స్ లేకుండా" పద్ధతిలో తేది.29-06-2026న విక్రయించబడునని యావన్మంది ప్రజలకిమరియు మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీతకు ఇందుమూలముగా నుదించబడినది.

స్థిరాస్తి ఆస్తి వివరములు

స్థిరాస్తులు-ఎ: ఎసిటిఆర్ జిల్లా, కొండపల్లి మున్సిపల్ పరిధిలో, ఇబ్రహీంపట్నం సబ్ రిజిస్ట్రార్ పరిధిలో, కొండపల్లి మున్సిపల్ పరిధిలో, ఇబ్రహీంపట్నం ఆర్.ఎస్.నెం.185/2, 185/3, 185/12 నందు నిర్మించిన దర్గా దోర్ నెం20-35తో గల శ్రీ లక్ష్మి నరసింహం హోమ్స్ అను పేరు గల ఆపిసీ భవనం. హద్దులు : తూర్పు: ఆవుల శ్రీనివాసరావు గారికి చెందిన భూమి, దక్షిణం : గోగినేని అరుణ దేవి & ఇతరులకు చెందిన భూమి, పడమర : రోడ్డు కొండచోల & సేలంట్ల శివ శంకరరావు గారి విస్తీర్ణం కొండచోల, ఉత్తరం : గోగినేని అరుణ దేవి గారి విస్తీర్ణం కొండచోల, రోడ్డు & ఇతరుల విస్తీర్ణం కొండచోల.
బిడిఎస్ నెం.2: ఎసిటిఆర్ జిల్లా, ఇబ్రహీంపట్నం సబ్ రిజిస్ట్రార్ పరిధిలో, కొండపల్లి మున్సిపల్ పరిధిలో, ఇబ్రహీంపట్నం ఆర్.ఎస్.నెం.185/2 లోని ఖాళీ స్థలం. హద్దులు : తూర్పు: కిమిరిపల్లి కోటేశ్వర్లు గారి స్థలం చెందిన భూమి, దక్షిణం : గోగినేని అరుణ దేవి & ఇతరులకు చెందిన భూమి, పడమర: దొరల కొండచోల & సేలంట్ల శివ శంకరరావు గారి విస్తీర్ణం కొండచోల, ఉత్తరం : గోగినేని అరుణ దేవి & ఇతరులకు చెందిన భూమి.
ఈ హద్దులలోని 1.15 సెంట్లు 5566 చదరపు అడుగుల విస్తీర్ణంలో 36 చదరపు అవిభాజ్యపు మరియు అనిర్భేద్యపు నాలా స్థల విస్తీర్ణంతో గల శ్రీ లక్ష్మి నరసింహా హోమ్స్ పైన తెలిపిన (పేమ్మదూ-ఎ) లోని మూడవ అంతస్తు నందు గల సి ఫ్లాట్ లోని 940 చదరపుల విస్తీర్ణం కొనుగోలు చేసిన 285 చదరపుల, పార్కింగ్ ఏరియా 100 చదరపులతో గల ఫ్లాట్ నెం.318.
రిజర్వు ధర : రూ.24,00,000/- ధరావతు : రూ.2,40,000/- బిడ్ పెంపుదల : రూ.10,000/-

ఇ-వేలం తేదీ : 29-06-2026, సమయం : ఉ॥ 11.00 గంటల నుండి సా॥ 04.00 గంటల వరకు
వేలం పూర్తయ్యే వరకు ప్రతి నిమిషం 5 నిమిషాల అనంతరమే పొడిగింపు కలదు
పై ఆస్తి తనిఖీ తేది మరియు సమయం : తేది:27-05-2026 నుండి 28-06-2026 వరకు ఉ॥10.00 గంటల నుండి సా॥ 04.00 గంటల వరకు

ఇ-వేలం యొక్క నియమ నిబంధనలు
1) అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు, సెక్యూర్డ్ క్రెడిటర్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క వెబ్ సైట్ : www.sbi.co.in/web/sbi-in-the-news/auction-notices లో ఏర్పాటుచేసిన లింకును రిఫర్ చేయండి. రిజిస్ట్రేషన్, ఇయిడి, వేలం యొక్క వివరములు మెరుగుగా చాలే గురించి సర్వీస్ ప్రొవైడర్ M/s. PSB Alliance & M/s. Baanknet యొక్క ఇ-వేలం పోర్టల్ : https://baanknet.com/eauction-psb/x-login & https://baanknet.com & లేదా స్థిరాస్తి నెం.: 91 - 8291220220, Mail ID : support.baanknet@psballiance.com సంప్రదించండి.
2) ఆస్తిని రిజిస్టర్ చేసుకొనుటకు వర్తించే స్టాంపు డ్యూటీలు బదిలీ ఛార్జీలు, ఫీజు వగైరా మరియు చట్టపరమైన/నాన్ స్టేటుటరీ బకాయిలు, పన్నులు, రేట్లు, ఎస్సెస్‌మెంట్ ఛార్జీలు, ఫీజులు వగైరా కొనుగోలు దారే భరించవలెను.
గమనిక : ఆసక్తి గల బిడ్డర్లు ఇ-వేలం మునుపేలోపే PSB Alliance నందు ప్రి-బిడ్ ఇ.ఎమ్.డి (Pre-Bid EMD) జమ చేయవలెను. ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి మొత్తం PSB Alliance బ్యాంక్ అకౌంట్‌లో జమ అయిన సమాచారం మెయిల్‌లో పొందుపరిరిన తరువాత మాత్రమే బిడ్డరు యొక్క "వాలెట్"లో చూపించబడుతుంది. బ్యాంకింగ్ ప్రక్రియలో ఇది జరుగుటకు సమయం పట్టవచ్చు, కావున బిడ్డరు దిగిన నిమిషంలో ఇబ్బందులు ఎదుర్కొనకుండా తమ ప్రి-బిడ్ ఇ.ఎమ్.డిను సాధ్యమైనంత త్వరగా జమ చేసుకోవాలని సూచించబడ్డమైనది.
తేది: 26-05-2026, ప్రదేశం: విజయవాడ సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా


# నీటి లభ్యత ఆధారంగానే ఖరీఫ్ సాగు

## శాస్త్రవేత్తల సూచన మేరకే వరి రకాల ఎంపిక

**ఎన్టీఆర్ కలెక్టరేట్, గంపలగూడెం, న్యూస్‌టుడే**

**వచ్చే** ఖరీఫ్ సీజనులో జిల్లాలో నీటి లభ్యత ఆధారంగా, శాస్త్రవేత్తలు సూచించిన వరి రకాలను మాత్రమే ఎంపిక చేసుకోవాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారిణి డి.ఎం. ఎస్.విజయకుమారి మంగళవారం ఓ ప్రకటనలో సూచించారు. ఎల్ నినో ప్రభావం వల్ల ఈ సీజనులో తక్కువ వర్షపాతం నమోదు కానున్నట్లు ముందస్తుగా సూచనలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకుని వరి సాగు చేయాలని పశ్చిమ గోదావరి జిల్లా మార్టేరు ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం వరి విభాగ ప్రధాన శాస్త్రవేత్త ఎం.గిరిజారాణి రైతులకు సూచనలు చేశారు. విత్తన ఎంపికల వివరాలు తెలియజేశారు.

**140 రోజుల కాలపరిమితి మేలు**

దీర్ఘకాలిక రకాలు 140-150 రోజులు సాగు కాలం. జూన్ నెలలో వెద పద్ధతి లేదా సాధారణ నాటు పద్ధతిలో సాగు చేపట్టవచ్చు. నీటి కొరత ఉన్న ప్రాంతాల్లో 140 రోజుల లోపు కాల పరిమితి రకాలను ఎంపిక చేసుకోవడం ఉత్తమం. నారు మడులు వేసుకోవడానికి జూన్ మొదటి వారం నుంచి జులై 15 వరకు అనుకూలం. సాధ్యా ప్రాంతాల్లో కాండం దృఢంగా ఉండి, చేను పడిపోకుండానూ.. దోమ పోటు, ఎండాకు వంటి తెగుళ్లను తట్టుకునే రకాలను సాగు చేయాలి. గింజ నాణ్యత, అధిక దిగుబడి, పచ్చి బియ్యానికి అనువుగా ఉండే రకాలకే మార్కెట్‌లో మంచి ధర లభిస్తోంది. బాగా సన్నం లేదా మధ్యస్థ సన్న గింజ రకాలు సాగు చేయడం మంచిది.

**జిల్లాలో వరి రకాలు**

- **150 రోజుల కాల పరిమితి :** మార్టేరు మసూరి ఎంటీయూ 1262, ఎంటీయూ 1318, స్వర్ణ ఎంటీయూ 7029, ఇంద్ర ఎంటీయూ 1061, సాంబ మసూరి బీపీటీ 5204.
- **140 రోజుల రకాలు :** మార్టేరు సాంబ ఎంటీయూ 1224, ఎంసీఎం 103, పాండురంగ ఎంసీఎం 100, ఎంసీఎం 125, ఆర్‌జీఎల్ 7034.
- **మెరక ప్రాంతాల్లో :** మార్టేరు సాంబ ఎంటీయూ 1224, ఎంటీయూ 1271, ఎంటీయూ 1282.
- **ముంపు ప్రాంతాల్లో :** ఎంటీయూ రైస్ 1232, భీమ ఎంటీయూ 1140, బాదన మసూరి పీఎల్‌పి 1100.
- **చౌడు ప్రాంతాలు :** ఎంసీఎం 103, ఇంద్ర ఎంటీయూ 1061, పాండురంగ ఎంసీఎం 100, ఎంసీఎం 125, ఎంటీయూ 1443.
- **ఆగస్టు నెలలో ఆలస్యంగా వేసుకునే వారికి :** ఎంటీయూ 1121, ఎంటీయూ 1293, ఎంటీయూ 1290, ఎన్ఎల్ ఆర్ 34449, 3354 వంటి రకాలు.

**ఈ రకాలను వేయవద్దు**

ప్రొక్యూర్‌మెంట్ దృష్ట్యా ఈ రకాలను వేయవద్దని సూచించారు. ఎన్ఎల్ఆర్ 33892, ఎంటీయూ 1010, పీఆర్ 126, ఎస్ఎల్10, ఎంటీయూ 1153, ఎంటీయూ 1156 రకాలను సాగు చేయకూడదు.

# వడదెబ్బకు ముగ్గురు బలి

**విస్సన్నపేట, న్యూస్‌టుడే:** తాతకుంట్ల గ్రామానికి చెందిన తెడేపా సీనియర్ కార్యకర్త బాణావత్ రాములు(80) మంగళవారం వడదెబ్బకు మృతిచెందారు. మృతునికి భార్య రత్నమ్మ, ముగ్గురు కుమారులు, ఐదుగురు కుమార్తెలు ఉన్నారు. తెడేపా ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు రంగారావు, తెలుగుదేశం నియోజకవర్గ ఉపాధ్యక్షుడు సాంబశివరావు, గ్రామ పార్టీ అధ్యక్షుడు పులపాక శ్రీనివాసరావ తదితరులు భౌతికకాయాన్ని సందర్శించి నివాళులు అర్పించారు.

**తిరువూరు:** తిరువూరు పట్టణం రాజుపేట ప్రాంతానికి చెందిన కొల్లి ఉదయలక్ష్మి(68) వడదెబ్బకు మంగళవారం మృతి చెందారు. ఎండ వేడిమికి తాళలేక ఆమె రోజు ఆస్వస్థతకు గురవగా సమీప ఆసుపత్రికి కీసుకెళ్లారు. ప్రాథమిక చికిత్స అనంతరం మృతి చెందినట్లు తెలిపారు.

**పటమట:** వడదెబ్బతో ఒకరు మృతి చెందినట్లు పటమట పోలీసులు తెలిపారు. ఆటోనగర్ బస్టాండ్ వెనుక గుర్తు తెలియని వ్యక్తి మంగళవారం సాయంత్రం ఆప స్మారక స్థితిలో పడి ఉన్నాడని స్థానికులు తమకు సమాచారం అందించినట్లు చెప్పారు. వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా.. వైద్యులు పరీక్షించి మృతి చెందినట్లు తెలిపారని పేర్కొన్నారు. అతని వయసు సుమారు 55 ఏళ్లు ఉంటుందని, బ్యూరంగు చొక్కా వేసుకున్నాడని తెలిపారు. వివరాలు తెలిస్తే 74168 12304, 94949 18585 నంబర్లలో సంప్రదించాలని సీఐ పవన్ కిషోర్ సూచించారు.

# పటమటలో బాలికపై ఘాయిత్యం

**పటమట, న్యూస్‌టుడే:** విజయవాడలో దారుణం చోటుచేసుకుంది. సుమారు 12 ఏళ్ల బాలికపై 32 ఏళ్ల వ్యక్తి అత్యాచారానికి పాల్పడ్డాడు. పోలీసుల వివరాల ప్రకారం.. మొగల్రాజపురం ప్రాంతంలో నిర్మిస్తున్న ఓ భవనంలో ఒకరు వాచ్‌మెన్‌గా పని చేస్తూ అక్కడే నివసిస్తున్నారు. ఆతనికి భార్య, 12 ఏళ్ల కుమార్తె ఉన్నారు. అదే భవన నిర్మాణ పనుల కోసం 32 ఏళ్ల చిన్నారావు వస్తున్నాడు. చిన్నారావు ఆమెను బెదిరించి నెల రోజులుగా పలుమార్లు అత్యాచారానికి పాల్పడ్డాడు. ఎవరికైనా చెబితే చంపేస్తానని బెదిరించాడు. రెండు రోజులుగా బాలిక నీరసంగా ఉండడంతో తల్లి ప్రశ్నించింది. బాలిక జరిగిన విషయాన్ని తెలిపింది. దాంతో బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. నిందితుడిపై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసినట్లు మాచవరం సీఐ వెంకట రమణ తెలిపారు

# అలసిన బతుకు.. కన్నీటి కునుకు

ఆగి ఉన్న లారీ ముందు మూటలు పెట్టుకుని.. ఏకంగా దాని టైరు కింద తలపెట్టి అదమరచి నిద్రపోతున్న ఓ పెద్దామె మాశాలా. ఏమాత్రం లారీ చోదకుడు ముందుకు కదిపినా..వెనుక ఏదైనా వాహనం అనుకోకుండా ఈలారీని ఢీకొని ముందుకు కదిలినా ఆమె ప్రాణానికే ప్రమాదం. ఘటనపై రహదారిపై ఇసుప రాష్ట్ర సైతం ఆమె పక్క నుంచి రిక్షాలో తీసుకెళ్తున్నారు. ఇలా ప్రమాదం ఇరువైపులా పొంచి ఉన్నా.. నిద్ర సుఖమెరుగదు అంటారు ఇదేనేమో. ఆటోనగర్ క్రాంతి పార్టిలో కార్యాలయం రహదారిలో కనిపించిన చిత్రమిది. - ఈనాడు, అమరావతి

లారీ టైరు కింద.. రహదారి పక్కన ప్రమాదకరంగా నిద్రిస్తున్న వృద్ధురాలు

# అదుపు తప్పి కాలువలోకి దూసుకెళ్లిన బస్సు

**మైలవరం, న్యూస్‌టుడే:** తిరువూరు డిపోకు చెందిన ఆర్టీసీ ఎక్స్‌ప్రెస్ అద్దె బస్సు మంగళవారం 30 మంది ప్రయాణికులతో తిరువూరు నుంచి విజయవాడకు బయలుదేరింది. చంద్రగూడెం బైపాస్‌పై ఎదురుగా ఇద్దరు యువకులు ద్విచక్ర వాహనంపై వస్తూ ఆపసవ్య దిశలోకి మారారు. గమనించిన బస్సు డ్రైవర్ చందా బాబు అప్రమత్తమై బస్సును రోడ్డు అంచులోకి మళ్లించారు. అయితే అదుపు చేయలేక పక్కనున్న కాలువలోకి దూసుకుపోగా బ్రేకులు వేసి ఆపగలిగారు. ప్రయాణికులంతా సురక్షితంగా బయటపడి ఊపిరి పీల్చుకున్నారు. వేరే రవాణాలో వారంతా వెళ్లిపోయారు. యువకులు మద్యం మత్తులో ద్విచక్ర వాహనాన్ని నడుపుతున్నట్లు గుర్తించి, రోడ్డు నుంచి బస్సును దింపానని, లేకుంటే పెద్ద ప్రమాదమే జరిగేదని డ్రైవరు తెలిపారు.

బైపాస్ రోడ్డు మార్జిన్‌లోకి దిగిన బస్సు

# సుడిగాలి.. నష్టం మిగిలి

మైలవరం రైతుబజారులో చెట్ల కింద ధ్వంసమైన ద్విచక్ర వాహనాలు



మునగపాడు సమీపంలో గాలి దుమ్ముకు విరిగిపడిన మామిడి చెట్లు

**మైలవరం, జి.కొండూరు, న్యూస్‌టుడే:** సోమవారం సాయంత్రం ఈదురుగాలులు రెండు మండలాల్లో పెద్ద ఎత్తున నష్టం మిగిల్చాయి. దాదాపు 130 కి.మీ వేగంతో గాలులు వీచాయంటున్నారు. వందలాది మందికి చెందిన షెడ్డుల రేకులు గాలిలో తేలియాడాయి. వేలాది చెట్లు నేలకొరిగాయి. పొందుగలలో ఎనభై అడుగుల ఎత్తుగల మర్రిచెట్టు కుప్పకూలిపోయిన విధంగా తె